క్లుప్తంగా

బీజేపీకి ఆదరణ పెరుగుతోంది



రామారెడ్డి : బీజేపీ పాలనలోనే దేశం ప్రశాంతంగా ఉంటుందనే భావన ప్రజల్లో దృఢంగా ఉందని, మారుమూల గ్రామాల్లో బీజేపీకి మంచి ఆదరణ లభిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రామారెడ్డి, ఉప్పల్‌వాయి గ్రామాలలో బీజేపీ మండల అధ్యక్షుడు కట్ట ఈశ్వర్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు. బాణాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోసం ఎన్నికల వేళ ప్రజలకు హామీలు నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి అసెంబ్లీ ఇన్‌చార్జి రవీందర్‌రావు, కార్యదర్శి లింగారావు, ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ విఠల్, బీజేపీ మండల అధ్యక్షుడు కట్ట ఈశ్వర్ తదితరులున్నారు.

మరుగుదొడ్లను వినియోగించుకోవాలి



కామారెడ్డి రూరల్ : గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకుని వాడుకోవాలని ఎంపీడీవో నాగవర్ధన్ సూచించారు. శుక్రవారం మండలంలోని శాబ్దిపూర్ గ్రామంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. మరుగుదొడ్లు ప్రతిఒక్కరూ నిర్మించుకోవాలని లేని వారు వెంటనే నిర్మించుకోవాలన్నారు. కార్యదర్శి లింగం, ఫీల్డ్ అసిస్టెంట్ రవిలు ఉన్నారు.

కులవృత్తులకు ప్రోత్సాహం



బాన్సువాడ : రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులపై జీవించే వారికి ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో విశ్వ బ్రాహ్మణ మనుమయ యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

వరి పంట పరిశీలన



బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని బండారెంజల్‌లో శుక్రవారం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు వరి పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు అనిల్‌రెడ్డి, రేవంత్ మాట్లాడుతూ వరి పంటకు ఆకు ఎండు తెగులు, ఆశిస్తున్నాయని రైతులకు సూచనలు అందించారు. రైతులు యూరియా వాడకం తగ్గించి ఎకరాకు 15 నుంచి 20 కిలోల పొటాష్ ఎరువును వాడాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఎండు తెగులు నివారణ కోసం ప్లాంటోమైసిన్ ఒక గ్రామ ఒక లీటరు నీటిలో కలిపి పిచకారి చేయాలని అన్నారు. ఏవో రాజలింగం, ఏఈవో దయానంద్, రైతులు పాల్గొన్నారు.

సవాళ్లను అధిగమించాలి



మాచారెడ్డి : జీవితంలో కష్టాలు, సవాళ్లను అధిగమించి ముందుకు సాగాలని ఇంపాక్ట్ ట్రైనర్ స్పీకర్ రమేష్ చైతన్య అన్నారు. శుక్రవారం మాచారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమస్యలు ప్రతి ఒక్కరికి ఉంటాయని వాటిని ఎలా అధిగమించాలో ఆలోచించాలన్నారు. ప్రిన్సిపాల్ యాకునుద్దీన్ అధ్యాపకులు తిరుపతి గౌడ్, నరసింహులు, రామకృష్ణ, శ్రీనివాస్, సుదర్శన్, జయంత్, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

ఎంఈవోగా బాధ్యతల స్వీకరణ



రాజంపేట : రాజంపేట మండల ఎంఈవోగా పూర్ణచందర్ రావ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంఈవోగా రామస్వామి ఇంఛార్జ్‌గా పనిచేశారు. ఆయన స్థానంలో ఆర్గొండ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పూర్ణచందర్ రావ్‌ను ఎంఈవోగా నియమించారు.

ఆదర్శప్రాయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



సాత్‌క్యాంపస్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు



బాన్సువాడలో ప్రభుత్వ సలహాదారు పోచారం, కాసుల బాల్‌రాజ్ ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు నివాళులు అర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



బీబీపేటలో..



దోమకొండలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..



టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..



మున్సిపల్ కార్యాలయంలో..



గాంధారిలో జీపీ ఆధ్వర్యంలో..



శ్రీరాం నారాయణ ఖేడియా డిగ్రీ కళాశాలలో..



ఎల్లారెడ్డిలో..



పట్టణంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో..

ఉత్సాహంగా జోనల్ అండర్–17 కబడ్డీ టోర్నీ



జిల్లాస్థాయి కబడ్డీ టోర్నీకి ఎంపికైన అండర్-17 బాలబాలికల జట్టుతో ఉపాధ్యాయులు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండల (జోన్) అండర్–17 బాలబాలికల కబడ్డీ టోర్నీని గర్గుల్ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సెలెక్షన్ కం టోర్నీలో బాలుర విభాగంలో ప్రథమ స్థానం ఫ్రోబెల్స్ పాఠశాల, ద్వితీయ స్థానంలో టిమ్రిస్ (తెలంగాణ స్టేట్ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్) బాలికల విభాగంలో మొదటి స్థానంలో టిమ్రిస్(తెలంగాణ స్టేట్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్), ద్వితీయ స్థానంలో శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. కబడ్డీ అండర్–14, అండర్–17 బాలురవిభాగంలో సెలక్ట్ అయిన క్రీడాకారులకు ఫ్రోబెల్స్ పాఠశాలలో, బాలికల క్రీడాకారులందరికి శిశుమందిర్ పాఠశాలలో కోచింగ్ ఈనెల 28 నుండి సాయంత్రం 4 గంటలకు ఉంటుందన్నారు. పాఠశాల ఇంచార్జీ హెచ్‌ఎం బ్రహ్మం, పీడీ మధుసూదన్ రెడ్డి, ప్రభులింగం, లక్ష్మణ్,శైలజ తదితరులున్నారు.

సుకన్య సమృద్ధి యోజనపై అవగాహన



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ నగర్ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకంపై ఎస్‌బీఐ బ్యాంక్ అధికారులు శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. బ్యాంక్ చీఫ్ మేనేజర్లు వరప్రసాద్, మారుతిరాజ్, మేనేజర్లు దేవేందర్, నరేన్, పాఠశాల అధ్యక్షుడు ముప్పారపు ఆనంద్, కార్యదర్శి రాజిరెడ్డి, సంతోష్, శ్యామల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా దర్గా ఉర్సు

బాన్సువాడ రూరల్ : మండలంలోని బోర్లంలో మొల్లాపరివార్ ఆధ్వర్యంలో హజ్రత్ సయ్యద్ ఇస్మాయిల్ షా ఖాద్రీ దర్గా ఉర్సు ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆషిర్‌ఖానా నుంచి సందల్, చాదర్, పూలు ఊరేగింపుగా తీసుకెళ్ళి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అధికారులను కలిసిన పెన్షనర్లు



కామారెడ్డి టౌన్ : నూతనంగా ఏర్పాటైన కామారెడ్డి జిల్లా పెన్షనర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం కలెక్టరేట్‌లోని కొందరు జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ట్రెసరరీ అధికారి వెంకటేశ్వర్లు, డీఈవో ఎస్ రాజు, పంచాయితీ శాఖ అధికారులను కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సలహాదారులు జి.లచ్చయ్య, వేణుగోపాల్, అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి విజయరామరాజు, కార్యదర్శులు నర్సింహారెడ్డి, సత్తయ్య, రవీందర్, సత్యనారాయణ తదితరులున్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని ప్రభుత్వ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వాస్పత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్యుడు రవీందర్‌పటేల్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.

దోమకొండ : మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. బీబీపేట పీహెచ్‌సీ వైద్యురాలు భానుప్రియ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం వికలాంగ విద్యార్థుల కోసం ఎంఈవో దేవిసింగ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపిస్ట్ సారిక ఫిజియోథెరపీ చేశారు. ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్, కమల్ కిషోర్, గంగాధర్ పాల్గొన్నారు.

పిట్లం(జుక్కల్) : మండలంలోని రాంపూర్ గ్రామం పల్లె దవాఖానాలో శుక్రవారం రాంపూర్, కుర్తి జీపీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సూపర్‌వైజర్ శాంతి తెలిపారు. సెక్రటరీ భాస్కర్, ఏఎన్ఎంలు పెంటమ్మ, అంబిక తదితరులున్నారు.

పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ శాఖ కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు భాస్కర్ రెడ్డి 25 మందికి పరీక్షలు చేశారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామాల జీపీ సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. వలంటీర్ సునీల్ రాథోడ్, జీపీ ముఖీద్ శ్రావణి తదితరులున్నారు.

రాజంపేట : జీపీ కార్మికులకు రాజంపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ అపర్ణ, మెడికల్ ఆఫీసర్ విజయ మహాలక్ష్మి, ఎంపీడీవో రాజేశం, సంగీత, అశోక్ పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి




రామారెడ్డి : కాలానుగుణంగా విద్య వ్యవస్థలో మార్పులు మారాల్సిన అవసరం ఉందని ఆధునిక సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సింగరాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీపతి అన్నారు. బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు,రూ.10 వేల కంప్యూటర్, 60 టైలను హిందీ ఉపాధ్యాయుడు సుదర్శన్,రూ.5 విలువ గల టేబుల్ ను ఉపాధ్యాయుడు శ్రీకాంత్ పాఠశాలకు అందజేశారు.హెచ్‌ఎం శ్రీపతి వారిని అభినందించారు.

చిన్నారులకు స్వర్ణామృత ప్రాశన పంపిణీ



భిక్కనూరు : మండలంలోని బస్వాపూర్ గ్రామంలో హన్‌మాన్ దేవాలయంలో గోవనం ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచితంగా స్వర్ణామృత ప్రాశనను శుక్రవారం పంపిణీ చేశారు. గోవనం ట్రస్ట్ ప్రతినిధి సత్యనారాయణ ఆధ్వర్యంలో చిన్నారులకు స్వర్ణామృతప్రాశన వేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ పుష్యమి నక్షత్రం సందర్భంగా చిన్నారులకు చుక్కల మందు వేశామన్నారు. చిన్నారులకు భవిష్యత్తులో ఎలాంటి రోగాలు రావన్నారు. ఈ మందును ఉచితంగా అందజేస్తున్నామన్నారు.

మిత్రుడి చికిత్సకు ఆర్థికసాయం



బీబీపేట : తనతో పాటు చదువుకున్న మిత్రుడు అనారోగ్య భారిన పడడంతో తోటి మిత్రులు అందరు కలిసి ఆర్థికసాయం అందించి ఆయన ఆరోగ్యానికి తోడ్పాటు అందించారు. మండల కేంద్రానికి చెందిన బాయికాడి నర్సింలుకు గుండెనొప్పి రావడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. దీంతో ఆయనతో పాటు చదువుకున్న 1994–95 పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ. 60 వేలు ఆర్థికసాయంగా అందజేశారు. పరుశురాం గౌడ్, మనోజ్, ఉప్పు స్వామి తదితరులున్నారు.

సంక్షిప్తం

బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ

భిక్కనూరు : మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చేపూరి రమేష్‌ను ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకుడు గంప శశాంక్ శుక్రవారం పరామర్శించారు. రమేష్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. రూ. 10 వేలు ఆర్థికసాయం చేశారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అనంత్‌కుమార్‌గౌడ్, నాయకులు కేతి మధు, పైతరి స్వామి తదితరులున్నారు.

పేదల సమస్యలపై పోరాడాలి

రుద్రూర్: పేదల సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, ఏరియా కమిటి పార్టీ కార్యదర్శి నన్నేసాబ్ పిలుపునిచ్చారు. పోతంగల్ గ్రామ సీపీఎం పార్టీ శాఖ మహాసభను శుక్రవారం రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ నాగనాథ్ పార్టీ జెండా ఆవిష్కరించారు. నాయకులు గణపతి, నాగేశం తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం మానుకోవాలి

కామారెడ్డి టౌన్ : జీవదాన్ స్కూల్ ఘటనలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియతో పాటు కౌన్సిలర్లపై తప్పుడు ప్రచారం మానుకోవాలని, ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని 16వ వార్డు కౌన్సిలర్ చాట్ల వంశీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తండ్రి నిట్టు వేణుగోపాల్‌రావు బీఆర్ఎస్‌పార్టీ నుంచి తొలగించడంతో ఇలా మాట్లాడుతున్నారన్నారు.

నేడు సొసైటీలో మహాజన సభ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ కపిల్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశ ఉదయం 10గంటలకు ప్రారంభమతుతుందని తెలిపారు. ఈ సమావేశంలో 2024-2025లో ఆర్థిక లావాదేవీలు చర్చిస్తామన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బాన్సువాడ : బాన్సువాడ లయన్స్ క్లబ్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహించిన గంగారం కరోన సమయంలో మృతిచెందడంతో ఆయన కుటుంబానికి శుక్రవారం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆర్థిక సాయం అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి మాట్లాడుతూ గంగారం చాల ఏళ్లుగా బాన్సువాడ లయన్స్ క్లబ్ కార్యాలయంలో అటెండర్‌గా సేవలందించాలన్నారు. ఆయన కుటుంబానికి రూ. 23 వేల ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు కాచం శ్రీనివాస్, బెజుగం వెంకటరమణ తదితరులున్నారు.

దంపతులకు ఆర్థికసాయం



ఎల్లారెడ్డి : కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు శుక్రవారం చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్సీ వెల్ఫేర్ ద్వారా మంజూరైన చెక్కులను కులాంతర వివాహాలు చేసుకున్న జంటలు సౌందర్య, స్వప్నకు రెండున్నర లక్షల రూపాయల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో వెంకటేశ్, వార్డెన్ కృష్ణ తదితరులున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాగిరెడ్డిపేట మండల ప్రత్యేకాధికారిణి లక్ష్మీప్రసన్న సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం, ధర్మారెడ్డి గ్రామాల్లో ఆమె పర్యటించారు. స్వచ్ఛతా హి సేవలో భాగంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పోచారం ప్రాజెక్టులో నీటి అలలకు కొట్టుకువచ్చిన ప్లాస్టిక్‌బాటిళ్లను జీపీ సిబ్బంది ద్వారా తొలగింపజేశారు. ఎంపీడీవో ప్రభాకరచారి, ఈసీ సాయిలు, జీపీ కార్యదర్శులు తిరుపతి, రమేష్ తదితరులున్నారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్): ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ దశరథ్ గ్రామస్తులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. మండల ప్రత్యేక అధికారి కిషన్, కార్యదర్శి శ్రీను, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



పోచారం ప్రాజెక్టులో ప్లాస్టిక్ బాటిళ్లను తొలగింపజేస్తున్న అధికారులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి రాజారం అన్నారు. మండలంలోని దేమికలాన్ గ్రామంలో శుక్రవారం స్వచ్ఛదనం–పచ్చదనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో సయ్యద్ సాజిద్, ఎంపివో సవితారెడ్డి, ఏపీవో మల్లేశ్, ఉపాధిహామీ సిబ్బంది తదితరులున్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న అదనపు డీఆర్‌డీవో మురళీకృష్ణ

కామారెడ్డి రూరల్ : మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని అదనపు డీఆర్‌డీవో మురళీకృష్ణ సూచించారు. శుక్రవారం జిల్లా మహిళ సమాఖ్య 8వ వార్షిక మహాసభ కామారెడ్డి మండల సమాఖ్య కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు కె. రాజమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఆర్‌డీవో మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు వివిధ రకాలుగా అప్పుల రూపంలో డబ్బులిస్తోందన్నారు. ప్రస్తుతం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సమాఖ్య ద్వారా క్యాంటీన్ నిర్వహిస్తూ ఆదాయం పొందుతున్నారన్నారు. ఈ సమావేశంలో 2023–24లో సాధించిన ప్రగతి, 2024–25లో చేయాల్సిన కార్యక్రమాలు గురించి చర్చించారు. డీపీఎం సుధాకర్ తదితరులున్నారు.

గుంతలతో ఇబ్బందులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని తుక్కోజివాడి–భూంపల్లి గ్రామాల మధ్య బీటీ రోడ్డుపై కల్వర్టుల వద్ద ప్రమాదకరమైన గుంతలు ఏర్పడడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో బీటీ రోడ్డుపై రావాలంటే జంకుతున్నారు. కల్వర్టుల వద్ద భారీ గుంతలు ఏర్పడడంతో ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి బీటీ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి ప్రమాదాల నుంచి కాపాడాలని వారు కోరుతున్నారు.



తుక్కోజీవాడి-భూంపల్లి గ్రామాల మధ్య ప్రమాదకరంగా మారిన బీటీ రోడ్డు

ఎస్జీఎఫ్ క్రీడల్లో విద్యార్థినుల ప్రతిభ

దోమకొండ : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ఎస్జీఎఫ్ క్రీడల్లో ఖోఖోతో పాటు కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభతో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సరిత తెలిపారు. బీబీపేటతో పాటు భిక్కనూరు మండల కేంద్రాల్లో జరిగిన పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఖోఖోలో అండర్–14, 17 విభాగాల్లో 6 గురు జిల్లాస్థాయికి అర్హత సాధించారన్నారు. ఈనెల 28న జరిగే జిల్లాస్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. బీబీపేటలో ఖోఖో పోటీలు, భిక్కనూరులో కబడ్డీ పోటీలు జరిగినట్లు వివరించారు. కబడ్డీలో అండర్ 14 విభాగంలో పాఠశాలకు చెందిన వర్ష, మితాళి ,అండర్ 17 విభాగంలో రజిత, ప్రణీత, సాహితి జిల్లాస్థాయికి అర్హత సాధించినట్లు తెలిపారు. పీఈటీ ఉష తదితరులు అభినందించారు.



ఎస్జీఎఫ్ టోర్నీలో గెలుపొందిన దోమకొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడాకారులు

నూతన కార్యవర్గం ..

భారతీయ కిసాన్ సంఘ్ నూతన కార్యవర్గం



సాయిలు, కిసాన్ సంఘ్ అధ్యక్షుడు

మాచారెడ్డి : పాల్వంచ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోట సాయిలు, గౌరవ అధ్యక్షులుగా ఏసురెడ్డి ఉపాధ్యక్షులుగా, గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి రావు, సహాయ కార్యదర్శిగా నిత్యానంద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల కిసాన్ సంఘ్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నమల్లారెడ్డిలో..



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి భారతీయ కిసాన్ సంఘ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్యామాయి ఆనంద్‌రావు, ఉపాధ్యక్షునిగా భిక్కనూరి శంకర్, కార్యదర్శిగా పెర్క నాగరాజు,ఉపకార్యదర్శిగా బత్తుల స్వామిని ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం



రాజంపేట : భారతీయ కిసాన్ సంఘ్ రాజంపేట మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మర్రి గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కామి శెట్టి శంకర్, పాశం సిద్ధిరాములు, ప్రధాన కార్యదర్శిగా శెట్టి గాడి రామచంద్రం, ముఖ్య సలహాదారులుగా వెల్మ రాంరెడ్డి, ఎస్ యాదవ రెడ్డి ఎన్నికయ్యారు.

అంబేద్కర్ యువజన సంఘం..



దోమకొండ : దోమకొండ మండల అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలిపారు. మండల అధ్యక్షుడుగా కరికె మురళి, ప్రధాన కార్యదర్శిగా నిమ్మ వినీత్, కోశాధికారిగా రాజేష్, ఉపాధ్యక్షులుగా జీవన్ గౌరవాధ్యక్షుడుగా లింగం తదితరులున్నారు.